# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 07 జులై, 2025 | పేజీలు :08


## సార్వత్రిక సమ్మెకు సహరించాలి: సిపిఐ




మెయిన్‌లో...

# పారుపల్లి గోదావరిలో పుణ్యస్నాన కష్టాలు



### ఇసుక క్వారీ నిర్వాకంపై భగ్గుమన్న భక్తులు
### తొలి ఏకాదశి సందర్భంగా అడుగంటిన ఆధ్యాత్మికత.. నరకప్రాయమైన ప్రయాణం

**ప్రజాపక్షం/ చెన్నూరు/ మంచిర్యాల ప్రతినిధి:** చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలం పారుపల్లి వద్ద గోదావరి నదిలో తొలి ఏకాదశి పుణ్యస్నానానికి తరలివచ్చిన భక్తులకు చేదు అనుభవం ఎదురైంది. పవిత్ర స్నానానికి వెళ్లే ప్రధాన మార్గాన్ని స్థానిక ఇసుక క్వారీ యజమాని అడ్డంగా కాలువ తవ్వి పూర్తిగా ధ్వంసం చేయడంతో, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆధ్యాత్మికతకు, పవిత్రతకు ప్రతీకగా భావించే ఈ పర్వదినాన పుణ్యస్నానానికి వెళ్లడం ఒక యుద్ధంలా మారిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్గం మధ్యలో అడ్డంగా తవ్విన కాలువ – నరకప్రాయమైన ప్రయాణం ఇసుక క్వారీ యజమాని అనాలోచిత చర్య కారణంగా, భక్తులు మట్టికుప్పలపై నుంచి నడవలేక, జారే స్వభావం గల మట్టిలో దిగబడి, బండరాళ్లు ఎక్కుతూ గండాల మధ్య గోదావరి నదికి చేరుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు పడిన అవస్థలు వర్ణనాతీతం. మోటార్ సైకిళ్లపై వచ్చిన వారు బురదలో కూరుకుపోతూ, కాళ్లకు మట్టి అంటుకుని జారిపోతూ నది వైపు సాగాల్సి వచ్చింది. వర్షాకాలం నేపథ్యంలో తవ్విన కాలువ వల్ల ఏర్పడిన మట్టికుప్పలు మరింత ప్రమాదకరంగా మారాయని, చిన్నపాటి పొరపాటు జరిగినా పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భక్తులు వాపోయారు. పలువురు వృద్ధులు, చిన్నారులు జారిపడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.

**ఇసుక మాఫియాపై భక్తుల ఆగ్రహం..**

పుణ్యస్నానం అంటే మనసుకు శాంతి, ప్రశాంతతను కలిగించే క్షణం. కానీ ఇక్కడ మాత్రం నదికి వెళ్లడమే ఒక పెద్ద యుద్ధంలా మారింది. ఇసుక వ్యాపారం కోసం ప్రజల దారి మధ్యలో కాలువ తవ్వడం మానవతా విలువలకే విరుద్ధం. ఇది భక్తులపై దాడి చేసినట్లే అని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు కల్పించాల్సిన స్థానిక పాలన యంత్రాంగం, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం ఇక్కడ కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని వారు ఆరోపించారు. ఇసుక క్వారీ యజమానిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నదికి వెళ్లే మార్గాన్ని భద్రంగా, సులభంగా మార్చే వరకు సంబంధిత శాఖలు స్పందించాలని భక్తులు ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టరేట్‌ను, పోలీసు శాఖను, స్థానిక ప్రజా ప్రతినిధులను గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, నదుల్లో భక్తుల పుణ్యస్నానానికి వీలుగా మార్గాల నిర్వహణ చేయడం అధికారుల కర్తవ్యం అని వారు గుర్తుచేశారు. ప్రజల ఆధ్యాత్మిక ప్రయాణానికి అడ్డుగా మారే ఇసుక క్వారీల పనితీరును వెంటనే సమీక్షించి, బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# దేశ విచ్ఛిన్నమే మోడీ ప్రధాన ఆజెండా

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి:** దేశ విచ్ఛిన్నమై మోడీ ప్రధాన అజెండా అని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నేర్లకంటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఎఐవైఎఫ్ జనరల్ జిల్లా బాడీ సమావేశం రంజిత్ అధ్యక్షతన నిర్వహించగా శ్రీకాంత్ మాట్లాడారు. దేశంలో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం ద్వారా రాజ్యపాలన చేయాలని దేశంలో నివసించాలంటే ఆర్ఎస్ఎస్ అనుమతి అవసరం అనేలా నీచ రాజకీయాలకు ఆజ్యం పోస్తున్న మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశ పౌరులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2 కోట్ల  ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల మునాయిదాలో ప్రకటించారు. కానీ మోడీ మూడో సారి అధికారంలోకి వచ్చినా ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదని తాను చెప్పిన ఏటా 2 కోట్ల ప్రకారం ఇప్పటికీ 12 సంవత్సరాల కాలంలో 24 కోట్ల ఉద్యోగాలు భర్తీ కావలని మోడీ మాటలన్నీ నీటి మూటలేనని వారు ఎద్దేవా చేశారు. మోడీలా మారాలంటే దేశ సమైక్యతను దెబ్బ తీసే విధానాలను అనుసరించి మత ఉన్మాద రాజకీయాలను ప్రోత్సహించడమేనని, ఈ విధానాలను దేశ యువత అంగీకరించటానికి సిద్ధంగా లేరని వారు ఉద్ఘాటించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఎఐవైఎఫ్ యువతను మంచి సమాజం వైపు సన్నద్ధం చేయడానికి కృషి చేస్తున్నదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజాస్వామ్య యుతంగా అమలు కోసం పోరాటాలను ఉధృతం చేస్తుందన్నారు. ఈ సమాఏశంలోనుద్దేశించి సీపీఐ నగర కార్యదర్శి ఓమయ్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నామన్నారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.రంజిత్, ఉపాధ్యక్షులు రమేష్‌చారి, రఘురాం నాయక్, సాయికిరణ్, మధుయాదవ్, జిల్లా కార్యదర్శి సాయితేజ, సహాయ కార్యదర్శులు కండ్లకోయ ప్రసాద్, రమేష్, కోశాధికారి నాగేష్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, రక్షిత్, కిరణ్, సునీల్, సాయిలు, ఆకాష్, రమేష్‌లను ఎన్నుకున్నామన్నారు.




## రహదారి అడ్డుగా చెట్ల కొమ్మలు

# పట్టింపు లేని అధికారులు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారికి అడ్డుగా చెట్ల కొమ్మలు. తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న వాహనదారులు.జగిత్యాల రూరల్ మండలంలోని చల్ గల్ గ్రామంలో రైలు వే బ్రిడ్జి కింద నుంచి జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారి జగిత్యాలకు వచ్చే వైపు రహదారికి అడ్డుగా చాలా రోజుల నుంచి చెట్ల కొమ్మలు ఉండడం జగిత్యాల వైపు వచ్చే వాహనాలకు పెద్ద సమస్యగా మారిందని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొకుంటున్నామని వాపోతున్నారు. చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండి తాకడంతో అదుపు తప్పి వాహనదారులు ప్రమాదాలు గురైతున్నారని స్థానికులు తెలిపారు. సంబధిత అధికారులు స్పందించి వీలైనంత త్వరగా చెట్ల కొమ్మలను తొలగించి వాహనదారులకు సమస్యకు పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

# డా. వంశీధర్ గౌడ్‌కు అరుదైన గౌరవం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వైద్యుల దినోత్సవం ను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ వంశీధర్ గౌడ్ కు రాష్ట్ర మెడికల్ ఎమర్జెన్సీ అవార్డుని రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జస్ట్ దేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డును ఆదివారం రాజ్ భవన్ లో అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య సేవలను మరింత మెరుగుపరిచే దిశగా వైద్యులు ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కృషికి గౌరవం తెలిపే విధంగా ఇలాంటి అవార్డులు ప్రోత్సాహంగా భావిస్తారనీ గవర్నర్ తెలిపారు.ఈ అవార్డు వైద్య రంగంలో అత్యుత్తమ సేవలు ప్రత్యేక కృషికి గుర్తింపుగా అందించబడిందన్నారు. వైద్యుల దినోత్సవం ప్రాముఖ్యత జూలై 1న ప్రతి సంవత్సరం జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకుంటారనీ,ఇది ప్రముఖ వైద్యులు, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి పుణ్యతిథిని గుర్తు చేస్తుందని ఆయన వైద్య రంగంలో అనూహ్య సేవలు అందించారనీ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీధర్ వైద్య రంగంలో చేసిన విశేష



కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ వంశీధర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టిలో చేతులు-భారతదేశంలో హృదయాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** హరిత భారత్ లక్ష్యంగా చిల్డ్రన్ ఇస్లామిక్ ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా మట్టిలో చేతులుభారతదేశంలో హృదయాలు అనే నినాదంతో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుండి జూలై 25 వరకు ఆరు సంవత్సరాల నుండి 12 సంవత్సరాలు ఒక పిల్లలతో దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జమాతే ఇస్లామీ హింద్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ మోహిద్ తెలిపారు.ఆదివారం రోజున స్థానిక ఫారన్ మోడల్ స్కూల్, కాలేజీ ఆవరణలో పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ పెద్దపల్లి సభ్యులు వెంకటేశ్వర్ మాట్లాడుతూ భారతదేశంలో ఒక వ్యక్తికి కేవలం 20 చెట్లు మాత్రమే ఉన్నాయని, కెనడాలో ఒక వ్యక్తికి 9,000 చెట్లు, చైనాలో ఒక వ్యక్తికి 1500 చెట్లు ఉన్నాయని, భారతదేశంలో అడవి సంపద 33 శాతం నుండి 15 శాతానికి పడిపోయిందని, కాబట్టి పిల్లలు చిన్నతనం నుండే చెట్లను పెంచే అలవాటును ఏర్పరచుకోవాలని దీని ద్వారా భారత దేశంలో అడవి సంపద పెరిగి అనేక లాభాలు ఉంటాయని, జమాత్ ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో పిల్లలచే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ చెట్లు సమస్త మానవాళికి ఉపయోగపడతాయని, చెట్లను పెంచడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గి, భారతదేశం అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావేటి రాజగోపాల్, మీసాల సత్యనారాయణ, వేల్పుల రమేష్, జైపాల్ రెడ్డి, సాయిలు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జవేరియా కౌసర్, పట్టణ అధ్యక్షురాలు రషీదా, కన్వీనర్ మాలిహా ఇరం, మహిమోద, నజియా, జమాత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యుజే (ఐజేయు) ప్రింట్ మీడియా అధ్యక్షుడు లోక రమణా రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన లోక రమణా రెడ్డిని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలో ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల గౌడ సంఘం సభ్యులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ముమ్ముందు మరింత ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, వీడిసి చైర్మన్ వెంకటస్వామి, సిని నటుడు గోదూరు మురళి, బురం సంజీవ్, జగన్ రావు, బండి విజయ్, సుభాష్, సర్దార్ సర్వాయి పాపన్న చెట్ల పల్లి చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘ నాయకులు కట్ట ఆంజనేయులు గౌడ్, మోత్కూరి సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేక రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం గడిచిపోయినా నేటికీ విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడంతో పర్యవేక్షణ కరువై అధికారుల్లో తీవ్ర అలసత్వం పెరిగిందని, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ విద్యాసంవత్సరపు పాలిసెట్ అడ్మిషన్ల ప్రక్రియ తీవ్ర గందరగోళంగా మారిందని, దరఖాస్తుల స్వీకరణ తేదీనుండి మొదలు, కౌన్సిలింగ్, సీట్ అలాట్మెంట్ తేదీల షెడ్యూల్ ప్రకటనల వరకూ అధికారులు నిర్లక్షంగానే వ్యవహరించారని, షెడ్యూల్ ప్రకారం ఈనెల 04 వ తేదీలోపే జరగాల్సియున్న పాలిసెట్ మొదటి విడత సీట్ల కేటాయింపులు నేటికీ జరగలేదని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జె.ఎ.సి రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్ అన్నారు. ఈమేరకు ఆదివారం రోజున ఆయన పత్రికా ప్రకటన విడదల చేసి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశానికై జరుగుతున్న పాలిసెట్ 2025 కౌన్సిలింగ్ ప్రక్రియలో మొదటి విడత అడ్మిషన్ల కేటాయింపు సీట్ అలాట్మెంట్ షెడ్యూల్ ప్రకారం ఈనెల 04వ తేదీలోపు జరుగకపోవడంతో విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో ఆందోళన, అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. మరోవైపు పాలిసెట్ డేటా ఎరేజ్? అయిందని వస్తున్న వార్తలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. కావున, విద్యాశాఖను తనవద్దే ఉంచుకుని పర్యవేక్షిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపట్ల తక్షణమే స్పందించి పాలిసెట్ సీట్ల కేటాయింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయించేందుకు కృషిచేయాలని విద్యార్థుల తరుపున, తల్లిదండ్రుల తరుపున మేకల అక్షయ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## నవోదయ, సైనిక్ స్కూల్లో ప్రవేశానికి ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆవాస ప్రాంతంలోని విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యం కోసం నవోదయ, సైనిక్ స్కూల్లో ప్రవేశం కోసం ఉచితంగా శిక్షణనివ్వనున్నట్లు ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రెండు తరగతి గదుల నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఆదివారం పాఠశాలను తన సతీమణి ఈర్ల సునీతతో కలిసి సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ఆవాస ప్రాంతంలోని విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యం కోసం అక్కడి ప్రభుత్వ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రుల కోరిక మేరకు ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నవోదయ, సైనిక్ స్కూల్లో ప్రవేశం కోసం ఉచిత శిక్షణను ఇస్తామన్నారు. ఐదో తరగతి పిల్లలతో పాటు నాలుగో తరగతి పిల్లలను కూడా కలిపి,ఈ శిక్షణను ఇస్తామని, పాఠశాల పని వేళల్లో కాకుండా మిగతా సమయాల్లో రోజూ రెండు గంటల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రైవేట్ లో నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ కోసం రూ. 40 నుంచి 50 వేలు ఖర్చవుతాయని, ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఇది అద్భుతమైన అవకాశమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని వెంటనే ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఈ ఉచిత శిక్షణా సౌకర్యాన్ని పొందాలని ఈర్ల సమ్మయ్య కోరారు.

## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** భారతదేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతిక్షణం పరితపించిన మహా నాయకుడు భారత రాజకీయ చరిత్రలో ప్రముఖులలో ఒకరైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని ధర్మపురి నియోజకవర్గ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండల పార్టీ నాయకుల తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం ఆయన జ్ఞాపకార్థం మొక్కలు నాటారు .ఈ సందర్భంగా కస్తూరి సత్యం మాట్లాడుతూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనని ఈ దేశంలో దో ప్రధాన్ (ఇద్దరు ప్రధానులు) దో సంవిధాన్(రెండు రాజ్యాంగాలు) దో నిషాన్ (రెండు జెండాలు) లకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు .నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆలోచనల మేరకు 370 అధికరణం రద్దుచేసి కాశ్మీరు భారత్ లో అంతర్భాగమేనని ప్రపంచానికి చాటి చెప్పిందని గుర్తు చేశారు. 1951 లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఏర్పాటు చేసిన నాటి జన సంఘ్ యే నేటి భారతీయ జనతా పార్టీ అని ఆయన ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా వికసిత భారత్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పని చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి సాయిని రాజకుమార్, సీనియర్ నాయకులు ఏలేటి లింగారెడ్డి, బైరం నారాయణ,భీమ మహేష్ ,ఏలేటి స్వామిరెడ్డి ,బరిగెల భూమయ్య ,సంకటి గంగారాజం ,తాడూరి బ్రహ్మం ,అనుమాండ్ల రాఘవరెడ్డి, సాంబారి శ్రీనివాస్, సామ అనంత రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుమూర్తికి పసందైన రోజే తొలిఏకాదశి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**తొలి ఏకాదశి రోజు చాల ప్రశస్తమైనదని ఉత్తయన ఏకాదశిగా మహిళలు కొలుస్తారు.మండలంలోని ఆలయాలలో భక్తులు వెళ్ళి ఆయనను కొలుచుకున్నారు.విష్ణు మూర్తి యోగ నిద్రలో ఉంటారని పండితులు అన్నారు.మొట్ట మొదటి పండుగలు సైతం ప్రారంభమౌతుందని నమ్మకమని చెప్పారు.మరికొంత మంది ఏకదశి వ్రతం చేయకుండా ఏ వ్రతం చేసినా ప్రయోజనకరంగా ఉండదని నమ్మకం.భగవంతుని నామకరణం చేసుకుంటు ఏకదశి వ్రతం చేశారు.సంకల్ప బలంతో చేస్తే చిరుదాన్యాలు వంటలు చేసుకున్నారు.మంచి రోజుగా మాత్రం తొలిఏకాదశి పిలవడం జరుగుతుందని పండితులు అన్నారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి..




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలో డాక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ ముఖర్జీ జయంతి వేడులకలను ఆదివారం జరిపారు.ఆయన చిత్రపటానికి బీజేపి మండల శాఖ అద్వర్యంలో నిర్వహించారు.అనంతరం మండలంలోని ఆయా ప్రాంతాలలో మొక్కలను నాటారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శిలు దాసరిగణేష్, నంది నరేష్, ఉపాద్యక్షులు శాగలక్ష్మణ్, మహేష్, అంజనేయులు, సందుపట్ల లక్ష్మారెడ్డి, శ్రీశైలం, రంజిత్‌కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ సాయికిరణ్‌నాయక్, ప్రకాష్, బొల్గం శ్రీనివాస్, రాంరెడ్డి, తిరుపతి, వినయ్ రెడ్డి, రాకేష్, సాగర్ ఉన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / వేములవాడ టౌన్:** భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం ( డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి) సందర్భంగా బీజేపీ పట్టణ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరు అయ్యి శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, సిద్ధాంతాలను పార్టీ శ్రేణులకు వివరించారు. రాబోయే కాలంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి వివేక్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కోల కృష్ణస్వామి, కట్కం శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, నామాల శేఖర్, గుడిసె మనోజ్ కుమార్,బిల్ల కృష్ణ, పిన్నింటి హన్మండ్లు, నేరేళ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దారి మైసమ్మ కొలుపు

: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో దారి మైసమ్మ ఉత్సవాలను శ్రీ బాలాజీ ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ట్రాలీ యజమానులందరూ దారి మైసమ్మ ఆలయం వరకు ఆటోలతో ర్యాలీగా వెళ్లి రోడ్డు ఒకవైపు పొడుగుతా వాహనాలను ఆపి వారు నడిపే ఆటో ట్రాలీలతో రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చల్లంగా చూడాలని దారి మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించినారు .ప్రతి ఏటా ఇదే విధంగా అందరం కలిసి కట్టుగా దారి మైసమ్మకు పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ , ఉపాధ్యక్షులు తాండ్ర కిరణ్ ,కోశాధికారి సామల వీరస్వామి ,బోడగం శ్రీనివాస్ ,చీపెల్లి రాజయ్య ,జేరిపోతుల అంజయ్య ,రామడుగు తిరుపతి ,బర్ల గంగన్న ,చెవుల మద్ది రాకేష్ , కందుకూరి మహేష్ ,లవ కుమార్ ,భోజనపు శ్రీనాథ్ ,దినోహర్ ,లక్కాకుల శ్రీను ,లింగన్న , ఇర్నల నర్సయ్య, కందుకూరి వంశీ ,గొల్లపల్లి రాజేందర్ ,దావుల దిలీప్ ,మోహన్ ,జనుప శ్రీనివాస్ ,వెంకటేష్ ,జేరిపోతుల శ్రీరామ్ , గంగ రాజం తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలని కరపత్రం, బుక్‌లెట్‌లు విడుదల

**ప్రజాపక్షం/చొప్పదండి:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు కావాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్(సిఐటియు) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మారంపల్లి నాగభూషణం పిలుపునిచ్చారు. చొప్పదండి మండల కేంద్రంలో పవర్‌లూం కార్మికులతో జనరల్ బాడీ సమావేశం ఎలిగేటి కృష్ణహరి అధ్యక్షతన జరిగింది. అనంతరం లేబర్ కోడ్లు రద్దు చేయాలని కరపత్రం, బుక్‌లెట్‌లు విడుదల చేశారు. ఈ సంధర్భంగా నాగభూషణం మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని, ఈ చర్యలు భారత రాజ్యాంగానికి విరుద్ధమైనవన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుందన్నారు. సమ్మె హక్కును సైతం లేకుండా చేస్తుందని, ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కోల్పోతారన్నారు. కార్మికశాఖ నిర్వీర్యం చేయబడుతుందని, పవర్‌లూం వర్కర్లకు వస్తున్న థ్రిఫ్ట్ పథకం అమలు లేకుండా పోతుందని కార్మిక సంఘాలు భావించాయని తెలిపారు. పరిస్థితులను సమీక్షించిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని పవర్‌లూం వర్కర్లు పెద్ద ఎత్తున సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో దూస నరసింగం, వీరబత్తిని మురలి, ఎలిగేటి వెంకటేషం, అనుమల్ల శంకరయ్య, గోనె రాజేష్, మహేశుని బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/గంగాధర:** సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని డా.బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు గంగాధర ప్రవీణ్ ఆధ్వర్యంలో గంగాధర మండల కేంద్రంలోని విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తొందుర్తి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు లింగాల దుర్గయ్య, తాళ్ల స్వామి, దోమకొండ మల్లయ్య, ద్యావ శ్రీనివాస్, చిలుముల రాజయ్య, ద్యావ సంజీవ్, బిజిగిరి కొండయ్య, గంగాధర రవి, గంగాధర కొమురయ్య, యువ నాయకులు కోడి చంద్రశేఖర్, లక్కం అజయ్, తాళ్ల రాజశేఖర్, ద్యావ శ్రీనివాస్, అస్తపురం వెంకటేష్, ద్యావ సురేష్, శనిగరపు వెంకటేష్ తదితరులున్నారు.

## తైక్వాండో చాంపియన్స్‌కు అభినందనలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** జూన్ 23 నుంచి 25వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరిగిన జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన పడకంటి కాశీవిశ్వనాథ్, బూసారపు వెంకటేష్ గౌడ్, స్పందన, సౌమ్య, రాంచరణ్ అనే విధ్యార్థులు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించి 7 గోల్డ్, 1 సిల్వర్, 1 రజత పతకాలు సాధించారు. ఈ సంధర్భంగా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ విధ్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి పట్టణ విధ్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్తి గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## బాద్యతలు స్వీకరించిన ఎస్ఐ మిర్యాల రవీందర్

**ప్రజాపక్షం / ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి రెండవ ఎస్సైగా మిర్యాల రవీందర్ కుమార్ ఆదివారం బాద్యతలు స్వీకరించారు. 2024 బ్యాచ్‌కు చెందిన రవీందర్ కుమార్ ధర్మపురి ఠాణాలో ఎస్సై 2 గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ధర్మపురి సిఐ ఎలపాటి రాం నర్సింహా రెడ్డి, ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్‌లు రవీందర్ కుమార్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్‌కుమార్ పూల మొక్కను అందించారు.

## ఎమర్జెన్సీ పోరాట యోధులకు ప్రభుత్వం పింఛన్లు అందించాలి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** భారతదేశంలో 1975లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించిన పోరాట యోధులకు దక్షిణాదిలో పించన్లు అందించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని భారత సురక్ష సమితి ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ యాదవ్ తెలిపారు. వన్ నేషన్ వన్ ఓటు, వన్ నేషన్ వన్ ఎడ్యుకేషన్ మాదిరిగానే వన్ నేషన్ వన్ ఫించన్ కోసం మరో ఉద్యమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీలో జరిగిన నష్టాలను ఆయన గుర్తు చేశారు. ప్రత్యేకచట్టాలను ప్రవేశపెట్టి ఎమర్జెన్సీని ఎదిరించిన వారిపై అక్రమ కేసులను బనాయించి జైల్లో పెట్టారని, అన్యాయమని తెలపాల్సిన న్యాయాధిపతులను, రాసిన మీడియాను సైతం కట్టడి చేశారన్నారు. పార్లమెంటు మెంబర్లను సైతం జైల్లో పెట్టి నిర్బంధించారన్నారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటు ఒక సుప్రీం అని, దానిని ఖూనీ చేశారన్నారు. ప్రభుత్వంతో జరిగిన పోరాటంలో ఎందరో యోధులు తమ జీవితాలను కోల్పోయారని, ఏండ్ల పాటు జైల్లో పెట్టడంతో ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా నష్టపోయారన్నారు. ఆనాడు తామంతా నష్టపోవడంతో దుర్భరమైన జీవితాలు గడపాల్సి వచ్చిందన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణ, కార్యదర్శి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి అంతం వీరారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజమౌళి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి ప్రకాష్, జైపాల్‌రెడ్డి, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) కరీంనగర్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు కెవిపిఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ తెలిపారు. స్థానిక మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, కార్మికుల కనీస వేతనాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని, మనువాద కార్పోరేట్ విధానాలను కెవిపిఎస్ ప్రతిఘటిస్తుందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పే విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను బలవంతంగా అమలు చేస్తుందని, వాటిని వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం నికరంగా పోరాడుతుందన్నారు. కనీస వేతనాల కోసం ఏర్పరచుకున్న కార్మిక వేతనాల కోసం ఏర్పరచుకున్న కార్మిక సంఘాల హక్కుల కోసం ఉన్న చట్టాల రక్షణ కోసం కార్మిక వర్గ పోరాటాలకు కెవిపిఎస్ అండగా నిలబడుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ హిందుత్వ నియంతృత్వ ఎజెండా అమలును కార్మిక, కర్షక, సామాజిక శక్తులతో అడ్డుకుంటామని తెలిపారు. సనాతన ధర్మం ముసుగులో మనువాద భావజాలాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ శక్తులు పథకం ప్రకారం ముందుకు తీసుకొస్తుందన్నారు. ఈ విధానాన్ని సామాజిక శక్తులు అడ్డుకోవాలని కోరారు. బిజెపి తన రాజ్యాంగ వ్యతిరేక స్వభావాన్ని పార్లమెంటు సాక్షిగా హోం మంత్రి అమిత్‌సా అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు దేశం మరుద్దన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయ వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమరంగానికి, ఆహార సబ్సిడీకి, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి పూర్తిస్థాయిలో నిధుల కోత విధించి అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసిందని విమర్శించారు. బిజెపి విధానాలపై దేశవ్యాప్త పోరాటానికి కెవిపిఎస్ సామాజిక శక్తులను కలుపుకుని పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి గాజుల కనకరాజు, పులిపాక సాయికుమార్, కనకేష్, నాయకులు సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఏకలవ్య జయంతి వేడుకలు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువ గల గురువు, శిష్యుల బంధాన్ని ఆనాటి కాలంలో తెలియపర్చిన వ్యక్తి ఏకలవ్యుడని కొనియాడారు. తెలంగాణలో నివసిస్తున్న 6 లక్షల ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వమే అధికారకంగా జయంతి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వమే స్థలం కేటయించి ఏకలవ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మహిళా జిల్లా అధ్యక్షురాలు లోకిని శారద, నాయకులు మానుపాటి సంపత్, రేవెల్లి శీనయ్య, రేవెల్లి సుమన్, మానుపాటి ఆంజనేయులు, మానుపాటి వెంకటేష్, అల్లెపు ఆంజనేయులు, లోకిని సది, రేవెల్లి సమ్మవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా హరీష్

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో ఆదివారం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కనుకుట్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కనుకుంట్ల హరీష్, ప్రధాన కార్యదర్శిగా మారముల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మాతంగి మల్లిఖార్జున్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జులై 7న జరగబోయే 31వ ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సంధర్బంగా నూతన జెండా గద్దె నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల అనిరుధ్, మాతంగి నరేష్, మాతంగి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డెనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ మండలంలోని ఆరెపల్లి మెయిన్ రోడ్డులో మసీదు వద్ద నుంచి ఎస్టీఎఫ్ నిధులు రూ.20 లక్షలతో నిర్మాణం చేపట్టే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సంధర్బంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గత పాలకులు శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారన్నారు. నగరం విస్తరించడం వల్ల ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాల్సిన అవసరముందని, ఆ దిశగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు వేగవంతం చేసేలా ప్రణాళిక తయారు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురుమల్ల శ్రీనివాస్, ఎట్టపు వేణు, తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, బుర్ర గౌరయ్య, బత్తిని అనిల్, శ్రీకాంత్, అంఖిత్, రాజయ్య, బాలమల్లు సాగర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సురేష్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాలేజ్ రోడ్డులో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ సుంకరి రమేష్ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజాసేవలో ఉండాలని ఆశించారు. కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, వడ్లకొండ రమేష్, పాతకాల అనిల్, అజయ్, మునిగంటి రాకేష్, పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి పట్టణ కేంద్రంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా బిజెపి పట్టణ 49వ బూత్‌లో బూత్ అధ్యక్షుడు మెరుగు మల్లేశం ఆద్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సంధర్బంగా వారికి ఘనంగా నివాళులర్పించి మొక్కలను నాటారు. బిజెపి నాయకులు, బూత్ కమిటీ సభ్యులున్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి

**ప్రజాపక్షం/మంచిర్యాల:** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దళితుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప నాయకుడని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశానికి ఉప ప్రధాని మాత్రమే కాకుండా, సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా సేవలందించారని, దళితుల సామాజిక, ఆర్థిక పురోగతికి అంకితమైన నాయకుడని, విద్యార్థులు ఆయన జీవితం, ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్, వంశీ, వెంకటేష్, కుమార్, చారి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పిట్లం/నిజాంసాగర్:** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలను పిట్లం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పిట్లం మండలకేంద్రానికి వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలకడమే కాకుండా పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అక్కడ నుండి సాయిగార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి గార్డెన్‌లో కొందరు అభిమానులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను ఎమ్మెల్యేచే కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, నియోజకవర్గానికి తన వంతు సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితమిస్తానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, ప్రతీ గ్రామానికి బీటీ రోడ్లు వేయిస్తామని భరోసానిచ్చారు. నియోజకవర్గానికి శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి పర్యటనకు విచ్చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు :ఎమ్మెల్యే

ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలో మార్వాడి సమజ్ ఆధ్వర్యంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొన్నారు.నియోజకవర్గ ప్రజల కు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.విట్టల్ రుక్మిణి దేవతమూర్తుల వేషాధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.భజన పాటలతో ప్రధాన వీధుల గుండా భక్తులు శోభయాత్రలో పాల్గొన్నారు.

## ముధోల్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి..

ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్ లోని మోచి సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రాంగణంలో ఆయన వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా,సంఘ సంస్కర్తగా,సమతావాదిగా దేశానికి విశేష సేవలందించారన్నారు.జగ్జీవన్ రామ్ దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సుదర్శన్,బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్,నాయకులు తాటివార్ రమేష్,జీవన్,మోహన్ యాదవ్, జం బూల సాయిప్రసాద్,బతినోళ్ల సాయి,లవన్, మో చి సంఘం సభ్యులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరగాలి..

ప్రజాపక్షం/సారంగాపూర్ :సారంగాపూర్ మండలంలోని కౌట్ల బి గ్రామ భక్తులు విన్నపం ప్రతి సంవత్సరం నిర్వహించే గంగ నీళ్ల జాతర వచ్చే నెల సెప్టెంబర్ 27,28 జరగనుంది నూతన దేవాలయంలో అమ్మవారి విగ్రహ పరతిష్టాపన చేయాలంటే దాదాపు తొలి ఘట్టం నుండి కార్యక్రమాలు ముగింపు వరకు రెండు నెలల సమయం పడుతుంది కావున గంగ నీళ్ల జాతర ముందే విగ్రహ ప్రతిష్టాపన జరగాలని కౌట్ల బి గ్రామస్తులు ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐర రాజారెడ్డి,ఇప్ప గంగారెడ్డి,నకిరెడ్డి,స్వాగత్ రెడ్డి,దమ్మానితీష్ రెడ్డి,పూంద్రు భీమ్ రెడ్డి,వంగ రాజారెడ్డి,బోండ్ల రాజేశ్వర్,ఆర్మూర్ సాయిబాబా,దమ్మపోతారెడ్డి,బ్రహ్మభోజరెడ్డి,వంగరాజు,నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** భారతీయ జనతా పార్టీ హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా హుజురాబాద్ లో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తూర్పాటి రాజు మాట్లాడుతూ 6 జులై 1901 కలకత్తాలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మించారని అన్నారు. గొప్ప దేశభక్తి, దూరదృష్టి గల నాయకుడు, విద్యా వేత్త, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశం కోసం జీవించారు, దేశం కోసం మరణించారు, దేశం కోసం అమరులయ్యారని గుర్తు చేసుకున్నారు. ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు అనే చట్టాన్ని తిరస్కరించాలని అఖండ భారత దేశం కోసం 1953 జూన్ 23న తన జీవితాన్ని అర్పించిన పుణ్యాత్ముడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు కార్యక్రమ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్ కో కన్వీనర్ బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ సీనియర్ నాయకులు యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, సబ్బని రమేష్, మొలుగురి నాగరాజు, ఇలాసాగరం వీరస్వామి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్ బూత్ అధ్యక్షులు క్యాస వెంకటేష్, గుడిపాటి కొండల్ రెడ్డి, చత్తర్ సింగ్, మోలుగురి అపర్ణ, గరిగే శివ కృష్ణ, నీలం రవీందర్, మోలుగురి నగేష్, పర్థం రాము, పర్థం అనిల్, తూర్పాటి సునీల్, విజయ్, రమేష్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నేత నర్సయ్య యాదవ్ ఆశయ సాధనకు ఉద్యమిద్దాం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతి–నిధి:** కార్మిక నేత ప్రజా ఉద్యమాల నాయకుడు కాల్వ నర్సయ్య యాదవ్ ఆరవ వర్ధంతి సంధర్బంగా సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్‌లు మాట్లాడుతూ కాల్వనర్సయ్య యాదవ్ కార్మికుల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని, కరీంనగర్ నగరంలో హమాలీ కార్మికులను ఏకతాటిపై నడిపి వారి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు నడిపి జైలు జీవితం గడిపిన చరిత్ర నరసయ్య యాదవ్ అని పేర్కొన్నారు. కాల్వనర్సయ్య యాదవ్ ఆశించిన ఆశయాల కోసం ప్రతి ఒక్క కమ్యూనిస్టు కార్యకర్త పని చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు జంగా తిరుపతి యాదవ్, జంగ కొమురయ్య యాదవ్, దానవేణి రమేష్ యాదవ్, గామినేని సత్తయ్య, నగునూరి రమేష్, గోపాల సంపత్ యాదవ్, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/మంచిర్యాల :** జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో బిజెపి ఆధ్వర్యంలో కంటి వైశ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట బిజెపి నాయకులు శ్యాంప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజీవ్‌నగర్‌లో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైశ్యశిబిరం ఏర్పాటు చేసి పలువురికి కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, ఒక దేశంలో రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు ఉండవద్దనే నినాదంతో ఆర్టికల్ 370 రద్దు చేయాలని శ్యాంప్రసాద్ ముఖర్జి పోరాటం చేశారని గుర్తుచేశారు. దేశ ప్రయోజనాల కోసం జన సంఘ్ స్థాపించి ప్రజల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్‌కుమార్, పురుషోత్తం జాజు, రజినీష్ జైన్, ఎనగందుల కృష్ణమూర్తి, బోయిని హరికృష్ణ, బల్ల రవి, నాగుల రాజన్న, రాకేష్ రెన్వావ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డవి కాకర కు భలే గిరాకీ రూ.300

**ప్రజాపక్షం/నేరడిగొండ :** ప్రతి సంవత్సరం సీజన్ లో ప్రకృతి సిద్ధంగా అడవిలో కాసే తీగ జాతికి చెందిన అడవి కాకర,బోడ కాకర,ఆగ కాకర,అనే పేర్లతో పిలుస్తుంటారు.ఇవి వర్షాకాలము లో జులై నుండి అక్టోబర్ మాసం వరకు మాత్రమే కాసే కూరగాయలు,వీటిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని నిపుణులు చెపుతుంటారు.వీటి మార్కెట్ చికెన్ ధరల కంటే ఎక్కువగా ఉందని మాంసాహారంలో లేని ప్రోటీన్ ఈ అడవి కాకరలో దొరుకుతుందని ఈ సంవత్సరం ముందుగానే మార్కెట్లోకి వచ్చాయి అందుకే దీనికి ఎక్కువ ధర రూ.300 డిమాండ్ ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

## నేడు బైంసాలో బుద్ధునితో నా ప్రయాణం తెలుగు నాటిక..

**ప్రజాపక్షం/ముధోల్ :** బైంసా పట్టణంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో నేడు(సోమవారం) సాయంత్రం బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటిక అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరుగుతుందని బుద్ధ విహార కమిటీ సభ్యులు తెలిపారు.ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ లో బుద్ధునితో నా ప్రయాణం తెలుగు నాటిక కరపత్రాలను బుద్ధ విహార కమిటి ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బౌద్ధమతం సిద్ధార్థ గౌతముడు స్థాపించి ప్రజ్ఞశీలకరుణసమానత్వముమైత్రి భావము ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందిని ప్రభావితం చేసిందన్నారు.మనిషి తనను తాను కేంద్రంగా తీసుకొని ఎలా ఉన్నతికరించుకోవాలిజీవితంపై నూతన దృక్పథం,సత్ప్రవర్తనను ఎలా అలవర్చుకోవాలో వివరించిన మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు అని పేర్కొన్నారు.

## యాదవ్ సంఘం,నిర్మల్ పట్టణ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని నిర్మల్ యాదవ సంఘ భవనంలో యాదవ సంఘం యొక్క నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలకు అంబటి మహేందర్ యాదవ్,అనంతుల లక్ష్మణ్ యాదవ్ పరిశీలకులుగా వ్యవహరించారు.రాబోయే రెండు సంవత్సరాల కాలానికి ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు జంపెల్లి శ్రీనివాస్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి మంచాల ఆనంద్‌యాదవ్,కోశాధికారి,జి.నరహరి యాదవ్,గౌరవ అధ్యక్షుడు ఇ.వి.రమేష్ యాదవ్,మంచాల శ్రీకాంత్ యాదవ్,ఉపాధ్యక్షులు,పిండి మల్లేష్ యాదవ్,గౌరవ సలహా సభ్యులు అంబటి మహేందర్ యాదవ్,అనంతుల లక్ష్మణ్ యాదవ్,ఎంపి.నర్సయ్య యాదవ్,బాలజీ యాదవ్,ప్రచార కార్యదర్శులు లక్ష్మీపతి యాదవ్,నర్సయ్య యాదవ్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సారాలు తమదైన శైలిలో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.అలాగే,సంఘం,సంఘ సభ్యుల అభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన కార్యాచరణను ప్రకటించి ఆమోదించడం జరిగిందని తెలియజేశారు.ఈ సమావేశంలో నరేందర్ యాదవ్,రామకృష్ణ యాదవ్,మహేష్ యాదవ్,జగన్ యాదవ్,సుధాకర్ యాదవ్,నరేష్ యాదవ్,భోజన్న యాదవ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో పురుడుపోసుకున్న గర్భిణి..

**ప్రజాపక్షం/కడెం :** కడెం మండలం ఉడుంపూర్‌కు చెందిన ముత్తబాయి అనే నిండు గర్భిణి అంబులెన్స్‌లోనే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు.పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి సమాచారం అందించారు.జన్నారం 108 అంబులెన్స్‌లో ఆమెను ఉట్నూర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించారు.తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని టెక్నీషియన్ మునీందర్ గౌడ్,పైలట్ రఫిక్ తెలిపారు.

## మున్నూరు కాపు సభ్యులు బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం...

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** ఇటీవల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మెట్ పల్లి పట్టణానికి చెందిన రాచకొండ యాదగిరి బాబు ను మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జిల్లా, అధ్యక్షుడు యాదగిరి బాబు సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తోట ప్రసాద్, దోనికేల నవీన్, దోమకొండ రమేష్, ఆగ సురేష్, ఉసికేల లక్ష్మణ్, షేర్ వేణు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

**ప్రజాపక్షం/బోధన్:** ఆషాడ మాసం తొలి ఏకాదశి సందర్భంగా బోధన్ పట్టణంలో తొలి ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఆషాడ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని బ్రహ్మణగల్లీలో గల విఠలేశ్వర మందిరంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుంచి మహిళలు, భక్తులు ఆలయానికి తరలివచ్చి అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు.

## మోర్తాడ్ ఎస్ఐ విక్రమ్ బదిలీ

ప్రజాపక్షం/మోర్తాడ్ః నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఇది వరకు విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ విక్రమ్ బదిలీ అయ్యారు. ఆయనను అధికారులు ఆదిలాబాద్ జిల్లాలోని వీఆర్‌కు బదిలీ చేశారు. మోర్తాడ్ కు ఎస్ఐ ను అధికారులు కేటాయించలేదు.

## మోర్తాడ్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో దండు గంగాధర్, గురవయ్య, రవి, మోతి రామ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో : 06ఎన్‌డిపి02

## డొంకేశ్వర్ మండల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం / నందిపేట్ :** ఇటీవలే జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షలలో డొంకేశ్వర్ మండల విద్యార్తులు ప్రతిభ కనబరిచి బాసరలోని ట్రిబుల్ ఐటి కళాశాలలో ప్రవేశం పొందారు. డొంకేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నుంచి 27, తొండాకూర్ నుంచి 9, నికాల్పూర్ నుంచి 5, గాదెపల్లె నుంచి ఒక్కరు ప్రవేశం పొందారు. తల్లి దండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల సహకారం వల్ల ఇంత స్తాయికి ఎదిగామని విద్యార్తులు చెప్పారు.

# వృద్ధురాలి దయనీయస్థితిపై స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి

### సిఎం ఆదేశాల మేరకు సహాయ సహకారాలందించే ఏర్పాట్లు : కలెక్టర్

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామానికి చెందిన 81 సంవత్సరాల వృద్ధురాలు సబ్బని శాంతబాయి, ఆమె ముగ్గురు కుమారులు చంద్రమోహన్, హరిచరణ్, సాయిరాంలకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వపరంగా అవసరమైన తోడ్పాటునందిస్తామని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి వారు కోరిన రీతిలో సహాయ సహకారాలందిస్తామన్నారు. పుట్టుకతోనే అంధులుగా జన్మించిన ముగ్గురు కుమారులకు సపర్యలు చేయడానికి వృద్ధురాలు శాంతబాయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న సిఎం రేవంత్‌రెడ్డి మానవీయ కోణంలో స్పందిస్తూ శాంతబాయి కుటుంబానికి అవసరమైన తోడ్పాటును అందించాల్సిందిగా ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని జిల్లా అధికారులతో కూడిన బృందం ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారన్నారు. ప్రభుత్వం తరపున శాంతబాయికి వృద్ధాప్య పెన్షన్, ఆమె ముగ్గురు కుమారులకు దివ్యాంగుల పెన్షన్ వస్తోందని వెల్లడించారు. శాంతాబాయి కుటుంబం ముందుకొస్తే ప్రభుత్వ భాగస్వామ్యంతో డిచ్‌పల్లి మండలం రాంపూర్‌లో అన్ని వసతులతో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలో చేర్పించి తగిన సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. స్వగ్రామంలోనే ఉండాలని వారు కోరుకుంటే స్థానికంగా వారికి అవసరమైన సదుపాయాలు సహకారమందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో చర్చించామని, బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచేలా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# నందిపేట్ నుంచి గంగోత్రి వరకు ద్విచక్రయాత్ర

### నందిపేట్ యువకుల సాహసం



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ గ్రామానికి చెందిన యువకులు దేవిదాస్, చింత నవనీత్‌లు ద్విచక్రవాహనంపై నందిపేట్ నుంచి బస్కోడా వరకు 630 కిలోమీటర్లు, రెండోరోజు బృందావన్ వరకు 625 కిలోమీటర్లు దూరం ప్రయాణించారు. మూడోరోజు బృందావన్‌లో శ్రీకృష్ణకు సంబంధించిన 6 ప్రధాన ఆలయాలు, 4 ధామ్‌లను దర్శించి, సాయంత్రం మోరాదాబాద్ చేరుకుని విశ్రాంతి తీసుకున్నారు. నాలుగో రోజు హరిద్వార్‌లో గంగా హారతి, రిషికేశ్‌లో త్రివేణి సంగమాన్ని దర్శించి రాత్రికి నౌగాన్ చేరారు. ఐదవ రోజు వరకు 340 కిలోమీటర్లు ప్రయాణించి గంగోత్రి చేరుకుని గది ఏర్పాటు చేసుకున్నారు. ఈ యాత్రలో ప్రతిరోజు ఒక్కసారి భోజనం, ఒక్కసారే టిఫిన్‌తో సరిపెట్టుకుంటు ముందుకు సాగుతున్నారు. ఇప్పటివరకు 2165 కిమీ్ల ప్రయాణం సాగించినట్టు వారు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ధర్మం కోసం పోరాడేటప్పుడు ప్రాణం గురించి ఆలోచించకూడదు. ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడాలి.. ఎట్టి పరిస్థితిలోనూ నమ్మిన ధర్మాన్ని వీడొద్దు అంటూ మొహర్రం మాసం హితబోధ చేస్తుందని పలువురు ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మొహర్రం (పీర్ల) పండగను ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ప్రత్యేకంగా ముస్లిం, హిందూ సోదరులు మతాలకతీతంగా పీర్ల పండుగలో పాల్గొని మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలు వీధుల్లో పీర్లను ఊరేగించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. ముస్లింలు విశ్వసించే హిజ్రీ క్యాలెండర్‌లో నూతన సంవత్సర ఆరంభమాసమే మొహర్రమని, ఇస్లాం మత ప్రధాన ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైవ సల్లం మనవడైన ఇమామె హుసేన్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు ఈ నెలలోనే వీరమరణం పొందారని తెలిపారు. అందుకని వారి వీరత్వాన్ని స్మరిస్తూ వారి పేర్లలో పీర్లను ప్రతిష్టిస్తారన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు, సంప్రదాయబద్ధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇస్లాం మతస్థులు సంతాప సూచకంగా ఈ నెలను శోక మాసంగా భావిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ గౌడ్, రాంరెడ్డి, గోరె, అల్తాఫ్, ఇజాజ్, సయ్యద్, ఖాజామియా తదితరులు ఉన్నారు.

# ప్రముఖ న్యాయవాదిపై ఎస్‌సి ఎస్‌టి కమిషన్ ఫిర్యాదు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలోని జిరాయత్ నగర్ దళితుల మాదిగల భూముల ఇళ్లకు రక్షణ కల్పించాలని నిజామాబాద్ జిల్లాకు వచ్చిన ఎస్‌సి ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బక్కన్నకు దళితులు ఫిర్యాదు చేశారు. ఖాందేశ్ శ్రీనివాస్ అనే మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, నరేందర్, సత్యం, సుదర్శన్, మోహన్‌లపై ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌కు ఫిర్యాదుచేసినట్టు ఇందారపు నరసయ్య మాదిగ, ఇందారపు దుబ్బయ్యమాదిగ, ఇందారపు రాజు మాదిగ, ఇందరపు గోపి మాదిగ, ఇందారపు వినోద్ మాదిగ తెలిపారు. బాధితులు, ఖాందేశ్, రామయ్య దగ్గర కూన కంపెనీలో జీతం ఉన్న పాపానికి వారికి ప్రభుత్వం ఇచ్చిన అసైన్‌మెంట్ భూమి 312 గజాల భూమిపై కన్నేసి ఎలాగైనా ఆ భూమిని కబ్జాచేసుకోవాలని బాధితులపై కంపెనీ రూములో వేసి కర్రలతో కొట్టి, దుర్భాషలాడుతు మేము చెప్పినట్టు వినకుంటే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాందేశ్ శ్రీనివాస్ ఇలాగే ఎంతోమంది దళితుల కబ్జా చేసుకుంటు భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన ఎస్‌సి ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బక్కయ్య సార్‌కి, కలెక్టర్‌కు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుకు వినతి పత్రం ఇచ్చి వీరిపైన చట్టరీత్యా ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి సెక్షన్ల కింద నాన్‌బెయిలెబుల్ వారెంటు జారీచేయాలని... ప్రభుత్వమే వీరికి లాయర్ ఏర్పాటు చేయాలని, ఎస్‌సి ఎస్‌టి కమిషన్ వెంటనే స్పందించి ఎవరైతే కబ్జాకు పాల్పడుతారో వారిని మహబూబ్‌నగర్ కోర్టుకు పంపాలని కోరుతు ఇందారపు నరసయ్య మాదిగల కుటుంబాలకు వెంటనే అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి తగిన విచారణ జరిపి ఇందారపు నరసయ్య మాదిగ, ఇందారపు దుబ్బయ్య మాదిగల కుటుంబాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఆదర్శవంతమైనదని మిత్రమండలి సభ్యులు ఖాందేష్ శ్రీనివాస్, గుజరాతి నివేదన్, ప్రవీణ్‌పవార్, డిజె దయానంద్ అన్నారు. ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలోని ఖాందేశ్ కాంప్లెక్సులో ఆదివారం ఇటీవల నియామకమైన క్షత్రియ సమాజ్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహస్రార్జున ఆత్మీయ మిత్ర మండలి ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం నీట్‌లో జాతీయ స్తాయి ర్యాంకు సాధించిన పవార్ కృపా నక్షత్రతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకమైన విశ్వనాథ్ రాజరాజేశ్వరి, కర్తన్ అఖిల, జోబిడె నాగశ్రీ, ఘటడి గీత, చౌల్ శ్రీనివాస్ (చంటి), వాగ్లే దినేష్, ఖోడె శ్రీనివాస్, గటడి రామకృష్ణ, హజారి జగన్నాథ్‌లను పూలమాలలు, శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్, లోటస్ పాఠశాల కరస్పాండెంట్ అంబిక, మిత్రమండలి సభ్యులు జెస్సు ఆనంద్, సాత్‌పుతే శ్రీనివాస్, బోబిడె గంగాకిషన్, షికారి రాజు, బోచ్కర్ వేణు, బారడ్ ప్రవీణ్, సంతని విజయ్, గట్టడి రాజేశ్, అల్జాపూర్ రాజేశ్, హజారి ఆనంద్ పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం వర్ధంతి

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ నియోజకవర్గంలోని సాలూరా మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం 39వ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లింబూరి లక్ష్మ ణ్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రాం ఉప ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఎన్నో సంస్కరణలను అమలు చేశారని, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేశారని అన్నారు. కావున ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆ మహానీయుని వర్ధంతి సందర్భంగా అందరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సుభాష్, రవిటన్నే, జేఎల్‌ఎం ఒటి, మొండూర్ లస్మయ్య, నాగురావు, చాందు, సంతోష్, గ్రామ పెద్దలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న వరి నాట్లు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో వరినాట్లు చురుకుగా సాగుతున్నాయి. నైరుతి రుతుపవనాలు ముందుగా రావడంతో రైతులు సాగుభూములను ట్రాక్టర్‌తో చదును, దున్నుకొన్నారు. అంతేకాకుండా వరి నారుపోసుకొని వర్షాలకోసం రైతులు ఎదురుచూస్తున్నారు. దీనికి మెట్ట భూములు ఉన్న రైతులు తొలకరి వర్షాలకు పసుపు, మొక్కజొన్న, సోయాబిన్ పంటలు వేశారు. ఈ మధ్య వర్షాలు జోరుగా పడడంతో రైతులు నాట్లు వేయసాగారు. ముందే కూలీల కొరత వల్ల బీహార్, నల్గొండ, కలకత్తా నుంచి వలస కూలీలు రావడంతో వరినాట్లు జోరందుకున్నాయి. తుకం పీకడం, క్రమపద్ధతి ప్రకారం నాటడంతో ఎక్కువ దిగుబడి రావడం వల్ల చాలా మంది రైతులు వీరినే ఆశ్రయిస్తున్నారు. గతంలో రైతులు కూలీల కోసం పోటీపడేవారు. కానీ ప్రస్తుతం కూలీల కొరత లేదు. అలాగే రైతులు నాట్లు వేసి నీళ్ల పొలానికి పెట్టేందుకు వచ్చేవారు. రోజంతా కరెంటు ఉండడంతో నీళ్ల కొరత లేదు. ఇప్పుడు ఏ ఒక్క రైతు పొలంలో కనిపించడం లేదు. నాట్లు వేసి ఇంటికే పరిమితం అవుతున్నారు.

## లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా లుక్క గంగాధర్

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** కమ్మర్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ప్రముఖ ఫోటోగ్రాఫర్ లుక్క గంగాధర్‌ను ఎన్నుకున్నారు,గురువారం నాడు జరిగిన సమావేశంలో ఆర్మూర్ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చెఋకు పృథ్వీరాజ్ పర్యవేక్షనలో నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా లుక్క గంగాధర్,ఉపాధ్యక్షునిగా సున్నం మోహన్,కార్యదర్శిగా రేవతి గంగాధర్,కోశాధికారిగా రమేష్‌ను ఎన్నుకున్నట్లు లుక్క గంగాధర్ తెలిపారు.కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి,ప్రదీప్,హైమద్,రాజశేఖర్,గంగాధర్,నర్సయ్య తదితరలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతు క్లబ్ అభివృద్ధికి తమ సాయశక్తుల కృషి చేస్తామన్నారు,తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# విఠలేశ్వర స్వామి ఆలయంలో బిగాల పూజలు

**ప్రజాపక్షం/ మాక్లూర్ :** తొలి ఏకాదశిని పురస్కరించుకుని మాక్లూర్ మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్, మహేష్ పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా మండల ప్రజలకు నగర ఏకాదశి శుభాకాంక్షల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయాన్ని మా పూర్వీకులు నిర్వహించారు. శిథిలా వ్యవస్థకు చేరిన దేవాలయాన్ని పునర్మించారు. ఉదయం నుండే స్వా మివారికి ప్రత్యేక పూజలు, మంగళహారతులు చేపట్టారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ బిగాల గణేష్, మండల ప్రజలు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఎడపల్లి ఎస్ఐగా ముత్యాల రమ



ప్రజాపక్షం/ఎడపల్లిఃఎడపల్లి మండల నూతన ఎస్ఐగా ముత్యాల రమ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. నిజామాబాద్ కమీషనర్ పరిధిలోని వీఆర్ లో ఉన్న ముత్యాల రమ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ వంశీకృష్ణా రెడ్డిని నిజామాబాద్ వీఆర్ కు పంపించారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండలంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కొహెడ మండల బిజెపి నాయకులు ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో కలిసి వేంకటేశ్వరపల్లి పెద్దమ్మ దేవాలయం, సిసిపల్లి బ్రహ్మం గారి దేవాలయం, బస్వాపూర్ ఎస్సి మాంకలమ్మ టెంపుల్, తంగళ్ళపల్లి వేణుగోపాలస్వామి టెంపుల్‌కు బోర్ మోటార్‌లు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ మాట్లాడుతూ మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించి పదిహేను రోజుల్లో బోర్ మోటార్ వేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.అనంతరం మంత్రి బండి సంజయ్‌కు బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఖమ్మం వేంకటేశం, కంది సత్యనారాయణరెడ్డి, సామల గిరిధర్, ఎదులపురం రాజు, లింగంపల్లి వేంకటేష్, జనంసాక్షి రిపోర్టర్ మంద రమేష్, పండుగ మల్లయ్య, దానబోయిన రాజు, దానబోయిన లచ్చయ్య, బొజ్జ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు




**ప్రజాపక్షం/మరిపెడ:** విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ రూ.85వేల కోట్లు పైచిలుకు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాప్ కార్యాయలం గేటు ముందు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జ్యోతిబసు మాట్లాడుతూ గత మూడు, నాలుగు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న ప్రైవేటు కార్పోరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కొలిపాక వీరేందర్, మరిపెడ మండల కన్వీనింగ్ కమిటి సభ్యులు ధోని,రాజేష్, చరణ్ ,ప్రతాప్,సంతోష్,యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి కార్యాలయం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** మెరుగైన చికిత్స కోసం తన కుమారుడికి అండగా నిలువాలని కోరుతు ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు చెయడంతో ముఖ్యమంత్రి కార్యలయం స్పందించి అండగా నిలిచిన సంఘటన భీమ్‌గల్ మండలం చెంగల్‌లో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ప్యాట్ల గంగు తన కుమారుడైన సాయిబాబా గత నెల 16న రీయాద్ నుండి దమ్మమ్‌కు కారులో ప్రయానిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కారుటైరు పేలడంతో అతనికి తీవ్ర గాయాలపాలయ్యాడు.వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించి తలకు అపరేషన్ చేసి జూన 25న డిచార్జీ చేశారు.సాయిబాబాకు మెరుగైన చికిత్సకోసం భారత్‌కు రప్పించాలని కోరుతు ప్రవాసి ప్రజావాణిలో ముఖ్యమంత్రికి వినతిప్రతం ఇచ్చింది.వెంటనే స్పందించిన కార్యలయ నోడల అధికారి దివ్యా దేవరాజన్ చోరవ చూపడంతో సాయిబాబా సమీప బంధువు సహకారంతో రియాద్ నుండి హైదరబాద్‌కు గురువారం నాడు చేరుకున్నారు.వారిని ఎయిర్‌పోర్టులో ఎన్నారై అడ్వయిజరీ కమిటి వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి టిపిసీసీ ఎన్నారై సెల్ నాయకులు అమరేంధర్ సాయిబాబాను వెంటనే నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.సాయిబాబా హైదరాబాద్ రావడానికి సహకరించిన సౌదీ అరేబియా తెలుగు అసోషియేషన్ (సాటా)ఈస్ట్రన్ రీజీయన్ అధ్యక్షులు రంజీత్,నాగార్జున బృంద సభ్యులు రెండు లక్షల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భఃగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భాధిత కుటుంభ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం

## జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సంజీవ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** మోటాడిరెడ్డి సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా సంజీవ్‌రెడ్డి, నవీన్‌రెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆదివారం వినాయక్‌నగర్‌లోని రాజారెడ్డి నిలయంలో రెడ్డి సంక్షేమ సంఘం వినాయక్‌నగర్ రిజిస్ట్రేషన్ నెం. 369 సభ్యులందరి సమక్షంలో నూతనంగా ఎన్నిక ఏర్పాటు చేసుకోవటం జరిగిందని పాత కార్యవర్గం సమయం ముగిసినందున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నటుల తెలిపారు. అధ్యక్షులుగా గాదరి సంజీవ్‌రెడ్డి, కార్యదర్శిగా మోతె నవీన్‌రెడ్డి, కోశాధికారిగా అర్కల శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎడ్ల దామోదర్‌రెడ్డి, అంగలి మురళీధర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కుమార్‌రెడ్డి, గౌరవ సలహాదారు చిన్నపట్ల విజయేందర్‌రెడ్డి, గుడిపల్లి నాగిరెడ్డి, కోతి చంద్రశేఖర్‌రెడ్డి, సాయిరెడ్డి, ఈసీ మెంబర్లుగా మూల జనార్ధన్‌రెడ్డి, ఏరా వినోద్‌రెడ్డి, బేతి రవీందర్‌రెడ్డి, మోస్రా గంగారెడ్డి, సాయరెడ్డి, లీగల్ అడ్వయిజర్ సుభాష్ రెడ్డి, పూర్తి సంఘ సభ్యుల సహకారంతో ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు. రెడ్డి సంఘ సభ్యులు అందరూ కలిసి ఎన్నిక జరిపినందుకు గాదరి సంజీవరెడ్డి అధ్యక్షులు పూర్తి కమిటీ వారందరూ సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో పరిసరాల పరిశుభ్రత



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** వర్షంకాలం ప్రారంభమైనందున రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పిచ్చిమొక్కలను తొలగించినట్లు బీజేపీ అధ్యక్షులు జీర్ర మహిపాల్ యాదవ్ తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ శివశంకర్ స్థానిక బీజేపీ అధ్యక్షులు జీర్ర మహిపాల్ యాదవ్‌కు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే ఆదివారం ఆస్పత్రి ఆవరణలో గల పిచ్చిమొక్కలను తన స్వంత ఖర్చులతో ట్రాక్టర్ సహాయంతో పిచ్చిమొక్కలను తొలగించి ఆస్పత్రి ఆవరణలో శుభ్రంగా చేయటం జరిగిందన్నారు. జీర్ర మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ ఆస్పత్రిలో ఎటువంటి ఇబ్బందులున్న తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బీజేపీ పార్టీ తరపున సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

## మంగల్‌పహాడ్‌లో ఘన నివాళి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు ప్రముఖ దళిత నాయకులు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మంగల్‌పహాడ్ గ్రామంలో గ్రామస్తులు, నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుడ్డ పోశెట్టితో పాటు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుడ్డ పోశెట్టి మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, చేపూర్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్ గౌడ్, డి.పోశెట్టి బూరెడి జయరాం, పెంట సాయి కుమార్, బూరెడి పోశెట్టి, బుడ్డ నాగయ్య, నెయ్యి రఘు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ....

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** దేశ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జాతీయవాద ఆలోచనను ప్రోత్సహించి దేశంలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయ మార్గం అవసరమని చెప్పిన మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంపూర్ణంగా విలీనమైన జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే అర్టికల్ 370కి వ్యతిరేకంగా ఉద్యమించిన మహానేత అని కొనియాడారు. కాశ్మీర్ కోసం తన ప్రాణాలనే త్యజించిన మహానీయుడు ముఖర్జీ అని అన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన కృషి చిరస్మరణీయం అని,ఒకే దేశం,ఇకే రాజ్యాంగం,ఒకే జెండా నినాదాన్ని బలంగా వినిపించిన మహోన్నత వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ముఖర్జీ అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూది శ్రీకాంత్ రెడ్డి,బిజెపి నాయకులు వంగ రాంచంద్రారెడ్డి,బాసంగారి వెంకట్, గుండ్ల జనార్ధన్,తొడుపునూరి వెం కటేశం,కాసనగొట్టు సంతోష్,వీరారెడ్డి,కెమ్మసారం సంతో ష్,గణేష్,మహేందర్,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి, మొహరం శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ చెన్నూర్ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు దేవుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని, ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం చెన్నూరు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి వివేక్ వెంకటస్వామి తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూరులోని మదన పోచమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి రాష్ట్ర ప్రజలందరికీ తొలి ఏకాదశి మొహరం పండుగల శుభాకాంక్షలు తెలిపారు. తొలి ఏకాదశి పండగల శుభారంభమని పేర్కొన్న మంత్రి, రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఒకప్పుడు అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణను అన్ని రంగాల్లో ముందుండే రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను నిష్టతో అమలు చేస్తుందని పునరుద్ఘాటించారు.

## ఎస్ఐ సహకారంతో బాధితురాలికి సిమెంట్ రేకుల పంపిణీ

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట:** గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఎస్ఐ సహకారంతో సిమెంట్ రేకులు పంపిణీ చేశారు. పెంచికల్పేట్ మండలం, బొంబాయిగూడ గ్రామంలోని కొత్వల్వాడలో నివసించే గోగు అంకుబాయి ఇల్లు గత సంవత్సరం కురిసిన అతి భారీ వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. విషయం తెలుసుకున్న అప్పటి ఎస్ఐ కొమురయ్య, బదిలీపై వెళ్లేముందు గోగు అంకుబాయి కుటుంబానికి సిమెంట్ రేకులు అందజేస్తానని హామీ ఇచ్చారు. తన హామీని నిలబెట్టుకుంటూ, బదిలీ అయినప్పటికీ కొమురయ్య రేకులను ఇంటికి పంపించారు. సిమెంట్ రేకులను ఆదివారం సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చప్పిడి ప్రకాశ్ మాట్లాడుతూ, ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన ఎస్ఐ కొమురయ్యకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక అధికారులు, దాతలు కష్టకాలంలో పేదలకు అండగా నిలబడాలని ఆయన కోరారు.

## సిఎలో ఉత్తీర్ణత సాధించడం హర్షణీయం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఆదివారం విడుదలైన సిఏ (చార్టెడ్ అకౌంట్)లో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన వడ్లకొండ వాహిణి ని కేరళ హైస్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ ఘనంగా సన్మానించారు. మారుమూల గ్రామంలో విద్యనభ్యసించి చార్టెడ్ అకౌంట్‌లో ఉత్తీర్ణత సాధించడం గర్వనీయమని అన్నారు. అనంతరం శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించారు. ఆమె భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు వడ్లకొండ రమేష్ జమున దంపతులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** కొందరు పదవుల కోసం ఆరాటపడే కాంగ్రెస్ నాయకుల బిఆర్ఎస్ నాయకులను ప్రలోభాలకు గురి చేస్తూ పార్టీ మారేందుకు ప్రయత్నాలు పెడుతున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమని ఖాయమని బిఆర్ఎస్ నాయకులు కొమ్ముల రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు చేస్తున్న రాజకీయాలు ఉత్తిత్తివేనని, కొద్ది రోజుల్లోనే ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం ప్రభుత్వ పథకాలన్ని బంద్ చేసి ప్రజల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రలోభాలకు గురి చేసే కొందరు కాంగ్రెస్ నాయకులకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు బిఆర్ఎస్ నాయకులకు అండగా ఉంటారని, కార్యకర్తలు అధైర్య పడవద్దని అన్నారు.

# రామాలయ చైర్మన్ పదవికి రాజీనామా

**ప్రజాపక్షం/జన్నారం:** జన్నారం పట్టణంలోని రామాలయ కమిటి నుంచి తాను తప్పుకుంటున్నట్లు చైర్మన్ ఎం. రాజశేఖర్ తెలిపారు. శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటి చైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆలయ కమిటి ట్రస్ట్ చైర్మన్ మిక్కిలినేని రాజశేఖర్ తెలిపారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ రాంనగర్‌లోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో కమిటి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆలయాన్ని దాతల సహకారంతో ఆధునికరించాలన్నారు. కీర్తిశేషులు తమ తల్లిదండ్రుల, అప్పటికి కమిటి చైర్మన్ సుధాకర్ రావు కోరిక మేరకే ఆలయ కమిటి చైర్మన్ బాధ్యతలు 2003 నుంచి స్వీకరించానని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు దాతలు రూ. 58,46,538.00 డబ్బులు చెల్లించాలని, అందుకోసం లోటు బడ్జెట్ ఉందని ఆయన తెలిపారు. 2025 జూలై 6 నుంచి ట్రస్ట్ చైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఇకనుంచి తనకు ఎలాంటి సంబంధం లేదని, ఆలయ కమిటి భూమిని చైర్మన్‌గా తన వద్ద ఉన్న ఆధారాలతో కాపాడుతూ వచ్చానని,



ఆలయ భూమి విషయంలో మూడు కుటుంబాలు తమదంటే తమదని అంటున్నాయని, తనకున్న డాక్యుమెంట్ల సమాచారం మేరకు స్పష్టత లేనందున, వచ్చే కమిటియే చూసుకోవాలని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు తనకు సహాయ, సహకారాలు అందించిన వారందరికి పేరుపేరున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కమిటి సలహాదారుడు, ఎంఆర్ నర్సింగరావు, కార్యదర్శి జాజాల శ్రీనివాస్, కోశాధికారి గుండ సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ గుప్తా, నేతలు గుర్రం మోహన్ రెడ్డి, కొమరవెల్లి లాలయ్య, నోముల మధుసూదన్, నోముల రాజకుమార్, గుడ్ల రాజయ్య, పిల్లి మల్లయ్య, రాజేందర్, సుధీర్ కుమార్, శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుపేద వైశ్యులకు అండగా నిలుస్తాం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యుల ఉన్నతి తాము అండగా నిలుస్తు వైశ్యుల ఉన్నతికి తనవంతు సహకారం అందరి ప్రోత్బలంతో అందిస్తామని మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు కటుకం హరీష్ హామీ ఇచ్చారు. ఆదివారం మంచిర్యాల పట్టణం ఆర్యవైశ్య సంఘం 202527 సంవత్సరానికి నూతన అధ్యక్షుని ఎన్నిక ఈ నెల రెండవ తేదీన ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించగా మూడవ తేదీన వచ్చిన రెండు నామినేషన్లలో ఒకటి విరమించుకున్నారు. దీంతో ఎన్నికల నిబంధనల ప్రకారం ఆదివారం ఎన్నికల అధికారులు ఆర్యవైశ్య మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ల రమేష్, యువజన సంఘం అధ్యక్షుడు బాల సంతోష్, వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో కటుకం హరీష్ ఎన్నికైనట్లు అధ్యక్షుని ధృవీకరణ పత్రాన్ని స్థానిక వైశ్యభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేసి అధికారికంగా ప్రకటించారు. అనంతరం వైశ్యభవన్‌లో ఏర్పాటు చేసిన నూతన మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన కమిటి ప్రమాణ స్వీకారాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు నలుమాసు కాంతయ్య, రాష్ట్ర కార్యదర్శి ముక్తా శ్రీనివాస్, జిల్లా మహాసభ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిలువేరు వైకుంఠంలు మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణ వైశ్య సంఘం నిరుపేద వైశ్యుల ఉన్నతితో పాటు వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలో రెండు వేలకు పైగా వైశ్య కుటుంబాలు ఉన్నారని వారిని సంఘటితం చేసి ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి వచ్చేలా కృషి చేయాలని, ఈ డబ్ల్యుఎస్ ద్వారా అవసరమైన వారికి ధృవీకరణ పత్రాలు, విద్య, వైద్యం కోసం సహకారం అందించాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు కటుకం హరీష్ మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణం రోజు రోజు విస్తరిస్తుందని వివిధ ప్రాంతాల నుండి వైశ్యులు ఇక్కడకు వచ్చి జీవనం సాగిస్తున్నారని ఇలాంటి వారిని గుర్తించి వారికి అవసరమైన సహకారం, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తామని అన్నారు. నూతన పట్టణ గౌరవ అధ్యక్షుడుగా దొంతుల ముఖేష్, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఇరుకుల్ల శ్రీనివాస్, కోశాధికారిగా అక్కెనపెల్లి రవీందర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడుగా గుండం అశోక్, అధ్యక్షునిగా నాగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శిగా ఎర్రం వెంకటేశ్, కోశాధికారిగా వుత్తూరి రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలిగా అల్లెంకి శివాని, కార్యదర్శిగా కోలేటి కళ్యాణి, కోశాధికారిగా అంచూరి హర్షితలతో పాటు పలువురిని ఉపాధ్యక్షులుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, సలహాదారులు, కార్యవర్గసభ్యులు, వార్డు కమిటిలు, వివిధ విభాగాల సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆసిఫాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడు కొండపల్లి సాయి కుమార్ అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమం,



హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు శాలువ కప్పి సన్మానం చేశారు. ఉపాధ్యాక్షులు వోరగంటి సంతోష్, ప్రధాన కార్యదర్శి అనిశెట్టి సదాశివ్, సంయుక్త కార్యదర్శిగా శివ, కోశాధికారిగా మహాత్మ భీంరావు, ప్రచార కార్యదర్శిగా విజయ్‌కుమార్, గౌరవ సలహాదారులుగా సహరె రాజు, వెంకటేశ్వర్లు, సురేష్, రమేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు ముభాషిర్, ఖలీల్, సంతోష్, మినేష్, మొయిన్, ఇర్ఫాన్, అవినాష్, రవి, బిక్కాజి, శ్రీకాంత్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కార్యకర్తలు, అభిమానులు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు జన్మదినం సందర్బంగా పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో చిల్లర్గి గ్రామ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. అనంతరం పిట్లం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్యకర్తలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ చీకోటిమనోజ్ కుమార్, సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్, యువజన నాయకులు ఇంరోజ్, హనుమ అశోక్, కోనేరు కృష్ణ, ఎంపీడీఓ కమలాకర్, పంచాయతీ సెక్రెటరి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదినం సందర్బంగా ఆయా ఆలయాల్లో ఎమ్మెల్యే దంపతులు లక్ష్మీ కాంతారావు దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకాదశి పర్వదినం రోజున తన పుట్టినరోజు రావడంతో పరమ శివున్ని దర్శించుకుని అర్చనలు అభిషేకాలు నిర్వహించారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/జన్నారం:** జన్నారం మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్బంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొండుకూరి రాజు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిని వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన దేశానికి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎంహెచ్‌డి జిల్లా నాయకులు లింగంపెల్లి రాజలింగం, ఖానాపూర్ ఇంచార్జి కె. ప్రశాంత్, మండల ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి జంగం రవి, మండల సీనియర్ నాయకులు దుమల్ల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శి ముల్కల రమేష్, జిలకర హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం / మంచిర్యాల:** మంచిర్యాల పట్టణం రాజీవ్ నగర్‌లో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండవద్దు అనే నినాదంతో శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆర్టికల్ 370 రద్దు కోసం పోరాడారని గుర్తు చేశారు. దేశ ప్రయోజనాల కోసం జనసంఘ్ స్థాపించి, ప్రజల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు ముఖర్జీ అని కొనియాడారు. ముఖర్జీ ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్‌కుమార్, పురుషోత్తం జాజు, రజనీష్ జైన్, ఎనగందుల కృష్ణ మూర్తి, బోయిని హరి కృష్ణ, బల్ల రవి, నాగుల రాజన్న, రాకేష్ రెన్వా, రెడ్డిమల్ల అశోక్, పాల్గొన్నారు.

## బిసి మేధావుల ఫోరం ఉమ్మడి జిల్లా కమిటి ఎన్నిక

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : బిసి మేధావుల ఫోరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటిని ఆదివారం మంచిర్యాలలో ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్‌గా శ్రీరాముల కొండయ్య ఎన్నిక కాగా కో ఆర్డినేటర్లుగా డాక్టర్ నీలకంటేశ్వర్‌గౌడ్, రంగు రాజేశం, కనుకుంట్ల మల్లయ్య, షబ్బీర్ పాషా, సమ్మ రాజయ్య, కోడూరి చంద్రయ్య, అశోక్ యాదవ్, మహేష్, తునికి ప్రవీణ్, అక్కల నాగరాజు, జైనుద్దీన్, లింగమూర్తి, రవిలను నిమించినట్లు తెలిపారు. ఈ మేరకు బిసి మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు వారికి నియామక పత్రాన్ని జారీ చేశారు.

## ఓపెన్ జిమ్‌లో నేచురల్ ఫుడ్స్ పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రం లోని ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రతిరోజు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే దాతల సహకారంతో అంబలి, డ్రై ఫ్రూట్స్ అందించారు. ప్రతిరోజు యోగ వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రతి ఆదివారం ఓపెన్ జిమ్ ఆరోగ్యకరమైన న్యాచురల్ ఫుడ్స్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు జీపీ స్వామి, చీకోటి వెంకటేశం, నాయిని వెంకటేశం, భూపతి, నగేష్, అరుణ్, వినయ్ గౌడ్, బట్ట మహేష్, తిరుపతి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు సాదు సత్యనారాయణ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ముప్పిరెడ్డిపల్లి,కాళ్లకల్ గ్రామాలకి చెందిన యువకులు కొత్తూరి రాజు ముదిరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన క్యాంపు ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, భాస్కర్, నాగరాజు, హరీష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మణిదీప్‌రావుకు అత్యుత్తమ మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు....



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని కేర్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న న్యూరో డాక్టర్ మణిదీప్‌రావుకు అత్యుత్తమ మెడికల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైనారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు రావడం పట్ల డాక్టర్ మణిదీప్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ మణిదీప్‌రావును తోటి డాక్టర్లు మరియు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ,కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.

# ఫలాంబరి దేవిగా వనదుర్గమ్మ



**ప్రజాపక్షం/పాపన్నపేట :** దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయం.. మంజీరా నది ఏడు పాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రాంతం, జనమేజయుని ర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, బండ రాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు, ప్రకృతి ఒడిలో సేదతీరుతున్నామనిపించే అనుభూతి.. ఇది పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం సొంతం, ఆషాడ మాసం రెండవ ఆదివారం పురస్కరించుకొని వనదుర్గామాతను ఫలాంబరి దేవి రూపంలో విశేషంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల ఫలాలతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫలాంబరి దేవి రూపంలో అమ్మవారు శోభాయ మానంగా భక్తులను దర్శనమిచ్చారు. తొలి ఏకాదశి పండుగ కావడంతో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వచ్చిన భక్తులు మంజీరా నదీ పాయలు, చెక్ డ్యామ్ లో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనం చేసుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంం హోరెత్తింది. మమ్మేలు మాయమ్మా.. ఏడుపాయల వనదుర్గమ్మా.. అంటూ భక్తులు వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగుపయనమయ్యారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్

### గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**ప్రజాపక్షం/గజ్వేల్:** సమాజంలో అట్టడుగున నిలిచిన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ కృషి చేసినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం పోరాడిన ఆయన దేశ సార్వభౌమత్వం కోసం కృషి చేసినట్లు గుర్తు చేశారు. దళితుల ఓటు హక్కు కోసం అమ్మ కమిషన్ ముందు వాదనలు వినిపించిన ఆయన బ్రిటిష్ పాలకుల చర్యలను నిరసిస్తూ పోరాటం చేసినట్లు తెలిపారు. దేశానికి తొలి కార్మిక మంత్రిగా సంస్కరణలు తేగా, కమ్యూనికేషన్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖలను బాధ్యతలు చేపట్టి భారత దేశాన్ని ముందుంచినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నక్క రేగొండ గౌడ్, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, డాక్టర్ వహీద్, ఊడేం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, అజ్గర్, గుండు లక్ష్మణ్ జాంగిర్, శివుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి అమ్మవారి ఉత్సవాలు

### బోనాలు సమర్పించిన మహిళలు పాల్గొన్న ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్లో మహంకాళి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతుండగా, ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించగా, ఆలయ నిర్వాహకులు విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. కాగా అమ్మవారిని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి గుప్త, గాడిపల్లి భాస్కర్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు అమ్మవారి ఆశీర్వచనాలు అందజేసి శేష వస్త్రంతో వారిని సత్కరించారు. కాగా గ్రామదేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని, పిల్లా పాపలతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. దాతలు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా మహంకాళి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నందబాల శర్మ, నాయకులు దుర్గాప్రసాద్, ఆకుల దేవేందర్, మర్కంటి కనకయ్య, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, గంగిశెట్టి రవి, స్వామి చారి, హనుమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పనిగంటలు పెంచిన జిఒను రద్దుచేయాలి

### సిఐటియుజిల్లా ఉపాధ్యాక్షుడు మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రస్తుతం ఉన్న రోజుకు 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10గంటలకు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 282ను వెంటనే రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాద్యాక్షులు ఏ.మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీఓ యాజమాన్యాలు తమ దోపిడిని మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పెర్కొన్నారు. దీంతో 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాన్ని మంగళం పాడినట్టు అయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మోడిని, మోడి విధానాలకు తాము వ్యతిరేకమని చెబుతూనే మోడి తెచ్చిన లేబర్ కోడ్‌లలో పేర్కొన్న అంశాలను చాపకింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈ నెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మహేందర్‌రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

## మొహరం పండుగ వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మొహరం పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పీర్లను ఊరేగించారు. భక్తులు దట్టీలు పూలుమలిజా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాదత్ అనగా 72 మంది ప్రాణాలు కోల్పోయిన రోజుగా మొహరం పండుగ కొలుస్తామని త్యాగానికి ప్రతీకగా పీర్ల పండుగ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో సాయంకాల సమయంలో కులాలకు అతీతంగా అలాయి బలాయి ఆడుతూ పండుగ వేడుకలు జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోముస్లిం పెద్దలు అబ్దుల్ పాషా, అబ్దుల్, సర్దార్, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తపల్లిలో ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా విస్తరణకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆనాటి సేవలే కారణమని వారు కొనియాడారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పార్టీ గెలుస్తుందన్నారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్, నాయకులు బి.కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుమలనాథ స్వామికి ఏకాదశి పూజలు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని ఆలయ పురహితులు వెంకట రామోహన్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్మెడ గ్రామంలో స్వయంభుగా వెలిసిన తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజున ఆలయ కమిటీ చైర్మన్ గ్రామస్తుల సహకారంతోఅంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆ స్వామివారి కృపతో ఈ సంవత్సరం కూడా సమృద్ధిగా వర్షాలు కురవాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాజా రమేష్, చాట్లపల్లి ఎల్లాగౌడ్, సంగేపు నారాయణ, మాజీ ఉపసర్పంచ్ , గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మెన మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.